వైద్య చికిత్సలకు హనిమిరెడ్డి సాయం

విశాలాంధ్ర-అద్దంకి; అనారోగ్యంతో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పలువురికి అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. కొరిశపాడు మండలం దైవాలరావూరుకు చెందిన నూకతోటి పరంజ్యోతి దయాబెటిస్‌తో బాధపడుతూ ఒంగోలు అరుణారెడ్డి హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా ఆదివారం వారిని పరామర్శించి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేశారు. రావినూతల గ్రామానికి చెందిన కాపూరి సమాధానం అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

తెలుగుదేశం పార్టీలో చేరికలు

విశాలాంధ్ర - పర్చూరు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు సమక్షంలో మానం హరిబాబు ఆధ్వర్యంలో ఆదివారం పలువురు టీడీపీలో చేరారు. పోతుకట్ల గ్రామానికి చెందిన సొసైటీ అధ్యక్షులు గండికోట చిన్న వీరయ్యతో పాటు 20 కుటుంబాలు పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

కొండయ్య ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గంలోని పేరాల ముత్యాలపేటలో కొలువై యున్న శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి 41వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకొని చీరాల నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎంఎం కొండయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ తెలుగు దేశం నాయకులు పొగడదండ రవి, పలగొర్ల బాలసుబ్రమణ్యం, కౌతరపు జనార్ధనరావు, కమిటీ నిర్వాహకులు చేబ్రోలు కృష్ణ, శంకర్, పులిమి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్‌కు ముస్తాబైన ప్రార్థన మందిరాలు

విశాలాంధ్ర - మార్టూరు : సమస్త జనులకు దైవ మార్గం చూపించే సమాధాన కర్తయకు ఏసుక్రీస్తు భూమి పైకి వచ్చెను. పాపుల భారం మోసేందుకు, ఆయన జన్మించిన రోజును ఏటా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఆ అపురూప ఘడియలు వస్తాయి. ఆ గడియల కోసం మండలంలోని చర్చిలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. మండలంలోని మార్టూరు రాజుపాలెం బొబ్బేపల్లి ద్రోణాదుల రాజు గారి పాలెం కోనంకి వలపర్ల ఇసుక దర్శి జొన్నతాలి చిమ్మిరి బండ గ్రామాలలో సుందరంగా అలంకరించారు. రాత్రి 12 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

క్రీస్తు చూపిన మార్గంలో పయనించాలి

విశాలాంధ్ర - మార్టూరు : సమాజశాంతి కోసం ప్రతి ఒక్కరూ క్రీస్తు చూపిన శాంతిమార్గంలో పయనించాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సోమవారం దేశ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.క్రీస్తు జన్మదినోత్సవాన్ని క్రైస్తవ సోదరులంతా కుటుంబ సభ్యులతో సంతోషంగా వేడుకగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు.

సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సెమీక్రిస్మస్

విశాలాంధ్ర - కర్లపాలెం : నల్లమోతువారిపాలెం సర్పంచ్ మాదా సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిగాయి. చిన్నారులు క్రైస్తవ గీతాలు ఆలపించి సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి యేసు క్రీస్తు జన్మదిన వృత్తాంతాన్ని వివరించారు. అనంతరం క్రిస్మస్ కేకులను కట్ చేసి గ్రామస్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సెవెంత్ డే చర్చి, సాల్వేషన్ ఆర్మీ చర్చిలలో సంఘస్తులు అందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు. పాస్టర్ రత్నరాజు, పాస్టర్ మాణిక్యరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పమిడి భాస్కరరావు, నంగు ఏడుకొండలు రెడ్డి ,షేక్ మౌలాలి, మునిపల్లి చిన్న, దోప్పలపూడి వెంకట అప్పారావు చుక్క ప్రసాద్, రావుల ప్రవీణ్, కంతేటి ప్రసాద్, గోపి పాల్గొన్నారు.

పేద క్రైస్తవులకు క్రిస్మస్ కానుక పంపిణీ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : పేద క్రైస్తవులకు క్రిస్మస్ బహుమానం అందించడం అభినందనీయమని టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు.క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పేద క్రైస్తవులకు చందోలు టిడిపి నాయకులు నిజాం సహకారంతో అందించడానికి ఏర్పాటు చేసిన క్రిస్మస్ తోఫాను ఆదివారం వేగేశన అందజేశారు. చందోలు గ్రామ ప్రజలకు నిజాం చేస్తున్న సేవలను వేగేశన నరేంద్ర వర్మ కొనియాడారు. మండల కన్వీనర్ ఎండి అఫ్జల్, బాపట్ల పార్లమెంటు మైనార్టీ అధ్యక్షుడు ఎండి ఖాసీం,టిడిపి నాయకులు మీరా, అమీరా,వినయ్, సాగర్,తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జేసీఎస్ఎం ఆధ్వర్యంలో చెరువుజమ్ములపాలెం యాదవపాలెంలో పేదలకు నూతన వస్త్రాలు సంస్థ అధ్యక్షుడు కన్నెగంటి జాన్ వెస్లీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కే సుజాత, పాస్టర్ మద్దిబోయిన సోమయ్య గ్రామస్తులు ఇతరులు పాల్గొన్నారు.

ఎస్పీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సమాజవాది పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా అధ్యక్షుడు మేధా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. దైవజనులు విలియమ్ బూత్ కళాశాల కరస్పాండెంట్ మేజర్ తమలపాకుల శేఖర్, ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, పాస్టర్ రెవరెండ్ గుమ్మడి ఆనంద్ క్రీస్తు సందేశం అంజేశారు. న్యాయవాది లంబు సాంబయ్య యాదవ్,పమిడి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు మొర్ల చిన వెంకటేశ్వరరావు, బోయిన సూరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : క్రీస్తు బోధనలు మానవాళికి స్పూర్తిదాయకం అని ఆల్ఫా ప్రార్థన మందిరం నిర్వాహకులు పాస్టర్ గార్లపాటి ఇస్సాక్ అన్నారు. మండలంలోని బేతపూడి పంచాయతీ పరిధిలోని ఆల్ఫా మినిస్ట్రీస్ చర్చిలో ఆదివారం సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు జననానికి చిహ్నంగా వెలసిన నక్షత్రాన్ని ఆవిష్కరించారు. చర్చిలో వృద్ధులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి నూతన సంవత్సర క్రిస్టియన్ క్యాలెండర్ ఆవిష్కరించారు.

సీపీఐ జిల్లా వర్క్ షాపు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అద్దంకి : బాపట్ల పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో ఈనెల 28న తలపెట్టిన సీపీఐ బాపట్ల జిల్లాస్థాయి వర్కుషాపును జయప్రదం చేయాలని ఆ పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు శింగరకొండ సీపీఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో సీపీఐ అద్దంకి నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈనెల 28న బాపట్లలో జరిగే సీపీఐ జిల్లా వర్కుషాపుకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ హాజరవుతారన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు, జిల్లా ప్రజాసంఘాల బాధ్యులు హాజరై జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు కెఎల్‌డి,ప్రసాద్, జనార్ధన్‌రావు, ఏఐవైఎఫ్ నాయకులు మధు, ఆర్.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

కోన వెంకట్ క్రిస్మస్ ఫలహారం అందజేత

విశాలాంధ్ర - కర్లపాలెం : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని ప్రార్థన మందిరాలకు ఎమ్మెల్యే కోన రఘుపతి అరటి గెలలను, ప్రముఖ సినీ రచయిత నిర్మాత కోన వెంకట్ కేకును అందజేశారు. ఈ సందర్భంగా కర్లపాలెం సెంటర్లో పార్టీ కన్వీనర్ ఏడుకొండలు, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారామిరెడ్డి, కర్లపాలెం మండలం పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి సర్పంచులు భాను, నాని, వైసీపీ నాయకులు బెనర్జీ, వైసీపీ యూత్ పాల్గొన్నారు.

క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని క్రైస్తవ సోదరలుకు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి, చీరాల ఎమ్మెల్యే కరణం బలరాం,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అద్దంకి గొట్టిపాటి రవికుమార్, రేపల్లె అనగాని సత్యప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే మంత్రి నాగార్జునలు శుభాకాంక్షలు తెలిపారు.

సాగునీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - మార్టూరు : కొమ్మమూరు కాలువ పరిధిలోని మాగాణి భూములకు తక్షణమే సాగునీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొట్ట దశలో ఉన్న వరి నీరు లేక ఎండిపోతుందని, రైతాంగం పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని మండిపడ్డారు.ప్రకృతి సహకరించక ప్రభుత్వ నిర్లక్ష్యంతో అన్నదాతలు ఆర్థికంగా నష్టపోతు అవస్థల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక పెట్టుబడులతో పంటలు సాగు చేసి ఆర్థికంగా నష్టపోయిన రైతాంగానికి తక్షణమే నీటిని విడుదల చేసి ఆదుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి డిమాండ్ చేశారు.

మహాసంగ్రామానికి సన్నద్ధం కావాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రానున్న ఎన్నికల మహాసంగ్రామానికి ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని, వైసిపి కుట్రలు తిప్పి కొట్టేందుకు కంకణ బద్ధులు అవ్వాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తుందని మళ్లీ అదే వరవడితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు, మండల అధ్యక్షుడు నల్లపునేని రంగయ్య చౌదరి,నాయకులు కనపర్తి నాగేశ్వరరావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీనివాస్, నాయకులు శ్రీనివాసరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ జలదీక్ష

విశాలాంధ్ర - రేపల్లె : కృష్ణమ్మ మా న్యాయమైన సమస్యలను పరిష్కరించేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కనువిప్పు కల్పించంటూ ఆదివారం అంగన్వాడీలు కృష్ణమ్మను వేడుకుంటూ రేపల్లె మండలం పెనుమూడి వద్ద కృష్ణానదిలో జలదీక్ష చేశారు. ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నాగాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టు ముక్కల బాలాజీ మాట్లాడుతూ 13రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే సమస్యల పరిష్కారానికి చర్చలు జరపకుండా అంగన్వాడీల పట్ల తప్పుడు ప్రచారం చేస్తూ సమ్మెను విచ్ఛిన్నం చేసేదుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అంగన్వాడీలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జి. నాగమల్లేశ్వరమ్మ, అరుణశ్రీ, విజయ, ఉమా, కృష్ణవేణీ, పర్వీన్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : రాష్ట్ర అభివృద్ధి టీడీపీ అధినేత చంద్రబాబు తోనే సాధ్యమని టీడీపీ నాయకులు నర్రా సుబ్బయ్య అన్నారు. 2014లో ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు సోదరులు సూచనతో ఎంపీటీసీగా, తన భార్య నాగమణి ఎంపీపీగా పని చేశామన్నారు. ఆ సమయంలో నిజాంపట్నం మండలాభివృద్ధికి తమ వంతు కృషి చేశామన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు లాంటి ముందు చూపు ఉన్న నాయకుడు కావాలని పార్టీ మారినట్లు చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ద్వారా టీడీపీలో చేరానని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్రా వెంకటేశ్వరరావు, నర్రా వెంకయ్య, కీర్తి శ్రీను, నర్రా సునీల్, పోలిరాజు, నర్రా సాయి, పి సాయి, పి సోమయ్య, డి నాగరాజు, డి మణిదేవ్, నర్రా బుజ్జి, పి సాయి, సుందరయ్య, ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి 200 మంది టీడీపీలోకి చేరిక



విశాలాంధ్ర - కర్లపాలెం : నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జి వేగశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో రోజురోజుకు బలం పుంజుకుంటుంది. ఈ మధ్యకాలంలో వరుసగా వైసీపీని వీడి నరేంద్ర వర్మ నాయకత్వాన్ని బలపరుస్తూ అన్ని సామాజిక వర్గాల నుంచి ప్రజలు నరేంద్ర వర్మ పంచన చేరుతున్నారు. ఆదివారం కర్లపాలెం ఉపసర్పంచ్ పటాన్ ఆధ్వర్యంలో 200 మంది వైసీపీకి చెందిన వ్యక్తులు వేగేశన సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని టిడిపిలో చేరారు. మండల అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు మాజీ ఎంపిటిసి షేక్ బాజీ నక్కల వెంకటస్వామి పలువురు ప్రముఖులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-కొల్లూరు : పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం కొల్లూరులో నిర్వహించారు. కొల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1984-1985వ సంవత్సరంలో పదోవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు స్థానిక ఎంప్లాయిస్ రిక్రియేషన్ హెూమ్‌లో ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా కలుసుకున్నారు. నాలుగు దశాబ్దాలకు కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను పంచుకోవడంతోపాటు, విద్యార్థి దశలోని తీపి గుర్తులను తలచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తమతో కలసి చదువుకున్న పూర్వ విద్యార్థి, ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ అడిషనల్ చీఫ్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న కాకుమాను శివప్రసాద్, తమ గురువులను ఘనంగా సత్కరించారు.

రామనామస్మరణతో మార్మోగుతున్న వింజనంపాడు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని వింజనంపాడు గ్రామంలో గత వారం రోజులుగా రామనామ స్మరణతో మారుమోగుతున్నది.శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నిర్మించిన గ్రామవాసి తూమాటి రామస్వామి 70 ఏళ్ల నాడు ప్రారంభించారు. సప్తహమును అప్పటి నుంచి గ్రామస్తులు ప్రతి ఏడాది క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. అవధూతేంద్ర భక్తమండలి ప్రతినిధుల బృందం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో సప్తాహ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అవసరమైన వసతులు పూజా సామాగ్రిని సాదినేని శ్రీనివాసరావు పర్యవేక్షణలో సంకీర్తన కార్యక్రమాన్ని వారం రోజులు నిర్వహిస్తామని, కార్యక్రమానికి గ్రామస్తు లందరూ విరాళాలు అందజేస్తారని తెలిపారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలి: నారాయణ

విశాలాంధ్ర -ఒంగోలు: సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 26వ తేదీన జిల్లాలోని అన్ని ప్రాంతాలలో ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలంతో భారతదేశంలో తొలిగా ఏర్పడ్డ రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. 1925లో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్‌లో డిసెంబర్ 26 తేదీన సీపీఐ ఆవిర్భవించిందన్నారు. అప్పటినుండి భారత స్వాతంత్ర పోరాటంతో పాటుగా, కార్మిక ఉద్యమాలు, రైతాంగ ఉద్యమాలు, వ్యవసాయ కార్మికుల ఉద్యమాలుతో పాటుగా బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలిచి అనేక పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిందని అన్నారు. కార్మికులకు కార్మిక చట్టాలు సాధించడంతోపాటుగా, వారి హక్కుల పరిరక్షణ కోసం, వ్యవసాయ కార్మికుల కూలీ రేట్లు పెంపు కోసం, పేదలకు భూ పంపిణీ కోసం, విద్యార్థుల హక్కుల కోసం, యువజనులభవిష్యత్తు కోసం, స్త్రీల రక్షణ చట్టాల కోసం, భుక్తి కోసం, భూమి కోసం అనేక పోరాటాలు సాగించిన పార్టీ సిపిఐ అన్నారు. అటువంటి సిపిఐ 98 వసంతాలు పూర్తిచేసుకుని 99వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందన్నారు. ఈ పండుగను పరిష్కరించడం జరుగుతుంది జిల్లాలోని అన్ని శాఖలు ఉన్న ప్రాంతాలలో ఎర్రజెండాలు ఎగురువేయాలని, గ్రూప్ మీటింగ్లో పెట్టి పార్టీ విశిష్టత ప్రజలకు తెలపాలని, సభలు సమావేశాలు నిర్వహించి పార్టీని విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి మాట్లాడుతూ సిపిఐ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. అణగారిన వర్గాల పక్షాన నిలిచి వారి హక్కుల కోసం పోరాటాలు నిర్వహించిందన్నారు. పేద ప్రజల పక్షాన నిలిచి నిత్యం ప్రభుత్వాలతో పోరాటం చేస్తూనే ఉందన్నారు. ఉద్యమాలు ఊపిరిగా ఎంతోమంది త్యాగధనుల స్పూర్తితో ముందుకు సాగుతున్న పార్టీ అన్నారు. అటువంటి సిపిఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవాలను ఒంగోలు నగరంలో విస్తృతంగా, ఘనంగా నిర్వహించాలని కోరారు.

బాలినేనిని కలిసిన కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులురెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయ కులు కదిరి బాబురావు మర్యాదపూర్వ కంగా కలిశారు. కనిగిరి నియోజకవర్గం ప్రస్తుత రాజకీయాలపై వారు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మెన్ చింతల చెరువు సత్యనారాయణ, ప్రకాశం జిల్లా పీడీసీసీ బ్యాంకు చైర్మెన్ వైయం ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రకాశం,నెల్లూరు,కడప జిల్లాల వైసీపీ రీజినల్ కో ఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డిని శుక్రవారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకులు కదిరి బాబురావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బోకే అందజేసి శాలువాతో సత్కరించారు. కనిగిరి నియోజకవర్గం ప్రస్తుత రాజకీయాలపై వారు చర్చించుకున్నారు.

క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును ఆరాధించే రోజు. ప్రేమ,సహనం, శాంతి, కరుణ కూడిన విశ్వాసపూరితమైన, ఏసుక్రీస్తు చూపిన మార్గం మనందరికీ అనుసర ణీయం అని శిద్దా రాఘవరావు అన్నారు. క్రైస్తవ సోదర,సోదరీమణులు అందరూ కలిసి శాంతి, సామరస్యం కోసం ఏసు ప్రభువును భక్తిశ్రద్ధలతో ప్రార్థించాలని కోరారు. రాష్ట్ర ప్రజలు క్రిస్మస్ పండగ సంతోషంగా జరుపుకోవలని ఆకాంక్షిం చారు. క్రైస్తవ సోదరులకు తన హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేస్తునట్లు శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటీసీ దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆదివారం హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ ముందస్తు కనిగిరి నియోజకవర్గ క్రైస్తవ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ మానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలను ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు.క్షమాగుణం, శాంతి,కరుణ,సహనం,ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం నేటికీ ఆచరణీయమని దద్దాల నారాయణ అన్నారు.

ఆటల పోటీలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను పండుగ వాతావరణంలో నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా తీసుకుంటున్న చర్యలపై ఆదివారం ఆయన జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులుతో కలిసి అన్ని మండలాల ఎంపీడీవోలు, తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 26వ తేదీన ఈ పోటీలు ప్రారంభం కానున్నందున ఆరోజు అన్ని మండలాలలో ప్రారంభ ర్యాలీలను నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో గుంటూరులో ఉదయం 10:30 గంటలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోనూ, మండల కేంద్రాల్లోనూ స్థానిక ప్రజా ప్రతినిధులను, వి.ఐ.పి.లను, ఇప్పటికే వివిధ ఆటల పోటీలలో పథకాలు సాధించిన స్థానికులను ఈ ర్యాలీలలో భాగస్వాములను చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆటల పోటీలను విజయవంతంగా నిర్వహించాలని, స్థానికంగా దాతల నుంచి అవసరమైన సహాయం పొందాలని, ఎలాంటి వివాదాలు చోటు చేసుకోకుండా అవసరమైన చోట పోలీసుల సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు.

మహిళకు ప్రసవం చేసిన 108 సిబ్బంది

విశాలాంధ్ర-పొదిలి : పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళకు తప్పనిసరైన పరిస్థితుల్లో 108 సిబ్బంది 108 వాహనంలోనే ప్రసవం చేసినట్లు పైలట్ శ్రీనివాసులు తెలిపారు. వివరాలలోకి వెళ్తే కొనకనమెట్ల మండలం అంబాపురం గ్రామానికి చెందిన పి.వెంకటమ్మ పురిటి నొప్పులతో బాధపడుతూ ఉండడంతో తప్పనిసరైన పరిస్థితుల్లో 108కి కాల్ చేయగా హటావుడిగా సంఘటన స్థలాన్ని చేరుకొని 108 వాహనంలో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పి శ్రావణి కాన్పు నిర్వహించినట్లు తెలిపారు. తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారు. అనంతరం వీరిని పొదిలి ప్రభుత్వ వైద్యశాల తరలించారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన రంగసాయి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వారంగ సాయి యాదవ్ కోరారు. .రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రతి ఒక్కరు ప్రార్థన నిర్వహించాలని రంగ సాయి యాదవ్ ఆకాంక్షించారు.

మండల ప్రజలకు ఎంపీపీ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : క్రిస్మస్ అంటే యేసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయం. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ,సహనం, శాంతి, కరుణ పూర్వక అనుబంధాలను మేలుకొలుపుతూ ఆయన బోధలను ఆచరించి ధర్మం, విశ్వాసపూరితమైన గమనానికి యేసుక్రీస్తు జీవనం మనందరికీ ప్రేరణనిస్తుందని ఎంపీపీ గంగసాని లక్ష్మిరెడ్డి అన్నారు. క్రైస్తవ సోదరులు అందరూ కలిసి శాంతి, సామరస్యం కోసం ఏసు ప్రభువును ప్రార్థించాలని కోరారు.. రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ సందర్భంగా తన హృదయపూర్వక శుభాకాంక్షలు ను మండల ప్రజలకు ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్ రెడ్డి తెలియచేసారు.

ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజుకు సన్మానం

విశాలాంధ్ర-కనిగిరి : సీనియర్ న్యాయవాది, కనిగిరి ఏఎంసీ చైర్మన్ చింతకుంట్ల సాల్మన్ రాజును ఆదివారం స్వర్గీయ సీనియర్ న్యాయవాది కోపల్లి సుబ్బారాయుడు భార్య వెంగమ్మ అసోసియేట్ న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ చింతకుంట్ల సాల్మన్ రాజు మాట్లాడుతూ కొప్పల్లి సుబ్బరాయుడు సీనియర్ న్యాయవాదిగా బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యులని ఆయనతో ఉన్న స్నేహాన్ని గుర్తు చేసుకున్నారు. న్యాయవాదులు రామణ తిరుపతిరెడ్డి, పాశం పిచ్చయ్య, అచ్యుత సుబ్బారావు, బి మోహన్, ఎన్, నాగార్జున, చింతకుంట్ల కిషోర్ బాబు పాల్గొన్నారు.

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్ర ప్రజలకు, యర్రగొండ పాలెం, కొండేపి నియోజకవర్గం ప్రజలకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదర సోదరీమణులు ఈ పండుగను భక్తి శ్రద్దలతో ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. ఏసు చూపిన ప్రేమ, కరుణ, త్యాగం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆ ప్రేమామయుడు మేలులతో నింపాలని కోరుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ ప్రజలకు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమా గుణం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలని, క్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తాయి అని పేర్కొన్నారు. ప్రజలందరికీ మంచి జరిగేలా ఎల్లప్పుడూ దేవుడి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.

రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం : పవిత్ర క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏబియం కాంపౌండ్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జిల్లా వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లను పంపిణీ చేశారు. అలాగే స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో సరుకులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 16 బ్లాక్ మున్సిపల్ కౌన్సిలర్ దారి వేముల హర్షితా బాబీ, యూత్ సభ్యులు దేవరకొండ ప్రమోద్, కిరణ్ వికాస్, ఎర్నెస్ట్, భాస్కర్, రిచి, వెంకట్, కిట్టు, రిని, వీరయ్య, సన్నీ, డెన్నిస్, మోని తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వినియోగదారుల దినోత్సవం

విశాలాంధ్ర-పామూరు : జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఆదివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీవో వి.శ్రీనివాసులు ముందుగా కేక్ కట్ చేశారు. వినియోగదారుల హక్కుల పై ప్రతి వినియోగదారుడు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం ప్రకాశం జిల్లా కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ రషీద్, శేషం మోషే, వీఆర్వోలు షేక్ రఫీ, అహమద్, షేక్ ఖాసిం వలి, తిరుపతయ్య, శివ, శంకర్, దినేష్, శ్రీను సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి సమాధానంతో మెలగాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రతి ఒక్కరూ శాంతి సమాధానంతో మెలగాలని అప్పుడే సమాజం, దేశం శాంతియుతంగా ఉంటుందని దళిత బహుజన రిసోర్సెస్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని దారం వారి పాలెం గ్రామంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడంతోపాటు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ కార్యాలయ మేనేజర్ మందు నూరి విజయభాస్కర్ రెడ్డి కుమార్తె దీక్షితా రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి అందరికీ పంపిణీ చేయడంతో పాటు, గ్రామంలోని 30 మంది వృద్ధులకు దుప్పట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్సెస్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ గోపన బోయిన వెంకట్రావు, సంఘ పెద్దలు ఆ బూతు కొండయ్య, దార్ల సేల్ కుమార్ ,జి అంజమ్మ, డి అపర్ణ, సంఘ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

నేడు భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ ఆరాధన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు సోమవారం పలు గ్రామాల్లోని చర్చిలలో క్రిస్మస్ ఆరాధనలుక్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిలకు రంగులు వేసి విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఆదివారం రాత్రి 12 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. కేక్ కట్ చేసి పంచి పెడతారు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ క్రిస్మస్ పర్వదినాన్ని సంతోషంగా ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. బైబిల్ లోని లేఖనములు నెరవేరినట్టుగా సర్వ మానవుల పాప పరిహార అర్థమై ఏసుప్రభు మనిషి కుమారుడిగా జన్మించుటయే క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యత ప్రభువును ఆత్మతోను సత్యంతోను ఆరాధించి ఆయన ఎందు విశ్వాస ముంచువారు సంతోషం సమాధానము కలిగి జీవిస్తారు. క్రీస్తు పుట్టుకను సమస్త మానవాళికి సంతోషకరమైన పర్వదినంగా జరుపుకుంటారు.

వెలిగండ్ల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : క్రైస్తవ సోదరి సోదరులకు క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి తెలిపారు నేడు క్రిస్మస్ జరుపుకుంటున్న ప్రతి సోదరీ సోదరీమణులు రాబోవు సంవత్సరకాలం అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలను అనుభవించాలని ఆ దేవుని కృపా కరుణ ప్రజలందరిపై చల్లని దీవెనలు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కనిగిరి ప్రజలకు ఫిరోజ్ క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కనిగిరి : దైవ కుమారుడు జీసస్ మానవుడిగా జన్మించిన రోజున ప్రపంచమంతా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటున్నామని క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని అది మనిషి నిరంతరం సన్మార్గములో నడిపించే దైవికమైన ఒక భావన అని కనిగిరి తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ అన్నారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ దుర్మార్గం నుంచి సన్మార్గానికి అమానుషత్వం నుంచి మానవత్వానికి చెడు నుంచి మంచికి దురాశ నుంచి దాతృత్వం త్యాగాలకు జీసస్ తన జీవితం ద్వారా బాటలు వేశారని అన్నారు. క్రిస్మస్ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

వాగులు, వంకలను రక్షించాలి

విశాలాంధ్ర-పామూరు : మండలంలో రియాల్టర్లు బరి తెగించి కబ్జా చేస్తున్న వాగులు వంకలను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోని ఇరువురు రోడ్డులో పైపులు ఫ్యాక్టరీ దగ్గర వంకను కబ్జా చేసి 9 అడుగుల వంకను ఒక అడుగుకు కుది స్తున్నట్లు రియల్ పై ఆరోపణలు వచ్చాయి. దీంతో చెరువుకొచ్చే నీటిని అడ్డుకట్ట వేసినట్లేనని ప్రజల ఆరోపణలు చేస్తున్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాకు గురవుతున్న వంకను కాపాడాలని ప్రజలు కోరుచున్నారు.

పేద మహిళలకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని వాగుమడుగు పంచాయతీలో గల బోడపాడు గ్రామంలోని చర్చిలో పాస్టర్లు గ్రామ పెద్దల కువితంతువుల కుపలువురు పేద మహిళలకు వాగు మడుగు సర్పంచి బూదాల జోసెఫ్క మలాకర్ రావు దుస్తులు పంపిణీ చేశారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని పలుగురికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జయ కుమారి పాస్టర్ జేమ్స్ సలోమి సంఘ పెద్దలు సంఘస్తులు పాల్గొన్నారు.

గరికపాటికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ ఆదివారం ముండ్లమూరు మండలం శంఖరపురం నుండి దర్శి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సింగరకొండ ప్రసన్నంజనేయ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజల అనంతరం ర్యాలీని ప్రారంబించారు. జనసేన టిడిపి నాయకులు భారీగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. జనసేన టిడిపి ఉమ్మడి అభ్యరిధిగా దర్శి నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని సమాచారం. ర్యాలీ అనంతరం ప్రభుత్వ కళాశాల ఆవరణలో క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన కార్యకర్తలు, గరికపాటి అభిమానులు పాల్గొన్నారు.

గరికపాటి ర్యాలీకి తరలిన నాయకులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఆదివారం నిర్వహించిన ర్యాలీకి జనసేన కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సెమీ క్రిస్మస్ వేడుకలకు'ంకరాపురం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు.